ఈనాడు
epaper.eenadu.net

## ఫిల్మ్‌సిటీ వంటి ప్రాజెక్ట్ రామోజీకే సాధ్యం



భారతీయ వార్త ప్రసార మాధ్యమాలు, చలనచిత్ర రంగంలో దిగ్గజంగా ఎదిగిన రామోజీరావు మరణంపై ఆయన తనయుడు కిరణ్‌కు, కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూప్ సభ్యులందరికి నా ప్రగాఢ సంతాపం. పత్రికారంగంలో సాహసోపేతమైన ప్రయోగాలతో భారతీయ వార్త ప్రసార మాధ్యమాలను ఆయన పునర్నిర్వచించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ లాంటి ప్రపంచస్థాయి ప్రాజెక్ట్‌ను ఆయన మాత్రమే కలలు కనగలరు. అమలు చేయగలరు. చాలా ఆప్యాయత చూపించే వ్యక్తి. మెట్రోరైలు ప్రాజెక్ట్‌పై నేను రాసిన 'మేఘ పథం' కవితా పుస్తకానికి చక్కని సమీక్ష రాసి వ్యక్తిగతంగా నాకు పంపించారు. ఆయన ఆత్మ సద్గతి పొందుగాక.

– ఎన్వీఎస్‌రెడ్డి, ఎండీ, హైదరాబాద్ మెట్రోరైలు

Date : 09/06/2024 EditionName : GREATER HYDERABAD PageNo :